విశాలాంధ్ర కృష్ణా జిల్లా

తడిసిన పంటలు ప్రభుత్వం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-మోపిదేవి : అకాల వర్షాలకు దెబ్బతిన్న పసుపు పంటలను టీడీపి నేతలు పరిశీలించారు. మోపిదేవి వార్పు వద్ద పసుపు పండించే బొందలపాటి వరప్రసాద్ అనే రైతు పొలంలో తడిసిన పసుపు పంటను పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పసుపు పంట ను కొనుగోలు చేయాలని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి డిమాండ్ చేశారు. పంట నష్టం జరిగి రైతులు బాధ పడుతుంటే కనీసం ఒక్క అధికారి కూడా పరిశీలించకపోవటం ప్రభుత్వ నిర్లక్ష్యమన్నారు. మార్కెట్లో పసుపు ధర రూ.3,300కు పడిపోయిందని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.6,600లకు ప్రభుత్వమే పసుపు కొనాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు అవనిగడ్డ నియోజకవర్గం లో పసుపు, మిర్చి, మొక్కజొన్న, మామిడి అరటి తదితర మెట్ట ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని స్థానిక ఎమ్మెల్యే కనీసం పరిశీలనకు రాకపోవడం శోచనీయమని ఆయన విమర్శించారు. మోపిదేవి గ్రామ పార్టీ అధ్యక్షులు కాపూరు రామకృష్ణ, జిల్లా తెలుగు రైతు అధికార ప్రతినిధి గవిని శివరామకృష్ణ, రాజేష్ (బంటి), నందిగం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

22న బందరులో సీఎం పర్యటన

విశాలాంధ్ర-మచిలీపట్నం : బందరు పోర్టు అభివృద్ధి పనులు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని నాని, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పరిశీలించారు. ఈనెల 22న రాష్ట్ర ముఖ్యమంత్రి బందరు పోర్టు పనులు ప్రారంభించనున్న దృష్ట్యా, భూమి పూజ కార్యక్రమం ఎక్కడ నిర్వహించాలి, పైలాన్ ఎక్కడ ఏర్పాటు చేయాలి అంశాలపై ఎమ్మెల్యేతో అధికారులతో చర్చించి ఆయా ప్రదేశాలు స్వయంగా పరిశీలించారు. పోర్టు కనెక్టివిటీ రహదారి అభివృద్ధి పనులు పరిశీలించిన అనంతరం సముద్ర తీరం వరకు వెళ్లి సౌత్ బ్రేక్ వాటర్ పనులు పరిశీలించారు. ఈ ప్రదేశంలోనే భూమి పూజ కార్యక్రమం నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం హెలిపాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. మొదటి దశలో చేపట్టనున్న బందర్ పోర్టు అభివృద్ధి పనులు మ్యాప్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా బందరు పోర్టు అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. హెలిపాడ్ సిద్ధంగా ఉందని అన్నారు. పోర్టు పనుల ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు చేయాల్సిన పనులు వేగవంతం చేయాలన్నారు. బందరు పోర్టు చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగినదని, ఈ ప్రాంత వాసుల చిరకాల వాంఛ అని అన్నారు. ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య నాని మాట్లాడుతూ పోర్టు ఈ ప్రాంత వాసుల చిరకాల స్వప్నం, ఆకాంక్ష, దేవుని చిత్తం అన్నారు. కేవలం ఓట్ల కోసం కాకుండా, నిజాయితీగా చిత్తశుద్ధితో పోర్టు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 22న ముఖ్యమంత్రి బందరు పోర్టు అభివృద్ధి పనులు ప్రారంభం చేయనున్నారని, ఈ సందర్భంగా నగరంలో నోబుల్ కళాశాల గ్రౌండ్స్ లో బహిరంగ సభ, సభాస్థలి వద్ద మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 45 కోట్లతో తాగునీటి సరఫరా పనులు, పూర్తయిన టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందించే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపన శిలాఫలకాలు ఆవిష్కరిస్తారని తెలిపారు. మచిలీపట్నం పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి డాక్టర్ వై విద్యాశంకర్, రైట్స్ సంస్థ మేనేజర్ గౌతమ్ సింగ్, ఆర్డీవో ఐ కిషోర్, తహశీల్దారు డి సునీల్ బాబు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ముక్కామల, గుత్తికొండ



విశాలాంధ్ర-చల్లపల్లి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్ష, కాయదర్శులుగా ముక్కామల ఉమా మహేశ్వరరావు, గుత్తికొండ రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రైతు సంఘం జిల్లా మహాసభ స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 9 మంది సభ్యులతో నూతన కార్యవర్గ ఎన్నికైంది. అధ్య క్షులుగా గన్నవరంకు చెందిన ముక్కామల ఉమామహేశ్వ రరావు ఎన్నిక కాగా, కార్యదర్శిగా ఘంటశాల మండలం చిన్నకళ్లేపల్లి సర్పంచ్ గుత్తి కొండరామరావు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా వెలగపూడి అజాద్, ఉపాధ్యక్షులుగా హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సహాయ కార్యదర్శిగా తుమ్మా చిన్న కొండయ్య ను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమాన్ని అఖిలభారత కిసాన్‌సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ పర్యవేక్షించారు.

తీర్మానాలు : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలో నూతనంగా ఎన్నికైన నాయలుకులు పలు తీర్మానలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 60 సంవత్సరాలు నిండిన రైతులకు 10 వేలు పెన్షన్ ఇవ్వాలని, పోలవరం ప్రాజెక్టును వేంటనే పూర్తి చేయాలి క్రాఫ్ ఇన్సూరెన్స్ సర్వేనెంబరు దాఖలా అమలు చేయాలి. ప్రకాశం మ్యారేజ్ కి దిగువన రెండు చోట్ల బ్యారేజ్ వచించెక్ డ్యామ్ లు బండి కోళ్ళ లంక టూ ఓలేరు, చోడవరం దగ్గర రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన సదరు చెక్ డ్యామ్ కమ్ బ్యారేజిలను వెంటనే నిర్మించాలి. చిన్న, సన్నకారు రైతులకు పరిమితిగా ఉన్న 2.5 నుండి 5 ఎకరములను 5-10 యకణాలుగా మార్పు చేయాలి. రెవిన్యూ శాఖలో రైతుల ఆన్‌లైన్ విధానంలో అడంగల్‌లో తప్పులను ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి తప్పులను సరిచేయాలి. విద్యుత్ సవరణ చట్టం రద్దు చేసి, రైతుల వ్యవసాయ విద్యుతనుస్మార్ట్ మీటర్లు బిగించుట మానుకోవాలి. ఈ క్రాప్ చేసిన ధ్యాన్యం చివరిగింజు వరకు కొనుగోలు చేయాలి. అలాగే కొనుగోలులో ఉన్న ఇబ్బందులను సవరించాలి. యుద్ధప్రాతిపదికన డ్రెయినేజి ఆధునీకరణ చేపట్టాలని ,ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే పరదర్శకంగా జరపాలి. రైతుల సమక్షంలోనే సర్వేచేయాలని తీర్మానించారు.

రక్తదానం ప్రాణదానమే..

పీవీపీ సిద్ధార్థ ప్రిన్సిపల్ డాక్టర్ కెశివాజీ బాబు

విశాలాంధ్ర-పెనమలూరు : రక్తదానము ప్రాణదానమేనని, సృష్టిలో తల్లి మాత్రమే రక్తాన్ని పంచి ప్రాణాన్నిస్తుందని ఆ ఇచ్చిన ప్రాణాన్ని మనం పంచే రక్తం నిలుపుతుందని పివి పి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివాజీ బాబు అన్నారు. కళాశాల ప్రాంగణంలో ఎన్సిసి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ వారు చేయుటతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 107 మంది విద్యార్థులు పాల్గొని రక్త దానం చేశారన్నారు. యువత ఆసక్తిగా వచ్చి తోటి వారికి చేయూత అందించేందుకు రక్తదానం చేయటం నిర్వాహకులకు ఎంతో ఆనందం కలిగించింద నీ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పాటు కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తాన్ని అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ మెంబర్ తాతినేని శ్రీహరి రావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్యామ్ లైన్స్ క్లబ్ డాక్టర్ కె ఎస్ ఆర్ కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

రూ.3.10 లక్షల బోనస్ పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహాయం ఆధ్వర్యంలో గురువారం 150 మంది దారులకు రూ.3.10 లక్షల బోనస్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పామర్రు బాలచీతల కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపి పాల్గొని రైతులకు అందజేశారు. గత ఏడాది డిసెంబరు ఒకటో తారీకు నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు పాలు పోసిన రైతులకు ప్రోత్సాహంగా ఈ బోనస్ పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఈ కేంద్రానికి అత్యధికంగా పాలు సరఫరా చేసిన రైతు శిలసాని విజయభాస్కర్ కు రూ.18,263 చెల్లించినట్లు తెలిపారు. పామరుపాల శీతల కేంద్ర పరిధిలోని తొమ్మిది వేల మంది రైతులకు ఈ నాలుగు నెలల కాలానికి?.2.20 కోట్లు బోనస్గా కృష్ణా మిల్క్ యూనియన్ అందజేసిందని చెప్పారు. ఏడాదికి ప్రతి రైతుకి మూడుసార్లుగా ఒకరూపాయికి 15 పైసలు చొప్పున చెల్లిస్తూ పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తున్నామని, తమ శీతల కేంద్రం నుంచి రోజు 23 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నామన్నారు. యూనియన్ ద్వారా పశుదాణా, తెలగపిండి, మినరల్ మిక్చర్, క్యాల్షియం, పౌడర్ తదితర పదార్థాలను సబ్సిడీపై రైతులకు అందిస్తున్నామన్నారు. పాల సోసైటీ అధ్యక్షులు మండవ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సాగినఈ కార్యక్రమంలో రైతులు మండవ వెంకటరావు, వేములపల్లి సుధాకర్, వీర్ల పూర్ణ, కోగంటి సుబ్బారావు, శీను తదితరులతో పాటు బ్యాంకు విశ్రాంతి అధికారి మండవ కోటేశ్వరరావు పాల్గొన్నారు

యువకుల భవిష్యత్తు నిర్వీర్యం : కొనకళ్ల

విశాలాంధ్ర-మచిలీపట్నం : రెడ్డి పరిపాలన విధానం వల్ల రాష్ట్రంలోని నిరుద్యోగులు పెరిగిపోతున్నారని మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు వెల్లడించారు. గురువారం స్థానిక పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానన్న జగన్మోహన్‌రెడ్డి యువతకు ఏ విధమైన, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని తెలియజేయాలని అన్నారు. రాష్ట్రంలోకి ఏమైనా పరిశ్రమలు రావాలంటే మీకు వాటాలు ఇవ్వాలని, కమిషన్ కక్కుర్తి వల్ల ఏ విధమైన పరిశ్రమలు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే యువకుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, వారు ఖాళీగా ఉండటం వల్ల దుర్వ్యేశ్నాలకు లోన్ అవుతారని, ఇప్పటికే యువకులు గంజాయి కి అలవాటు పడ్డారని, మన రాష్ట్రంలోనే ఎక్కువగా అమ్ముడుపోతుందని గంజాయి రాష్ట్రంగా మారబోతుందని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. మచిలీపట్నంలో పోర్ట్ నిర్మాణం మాటలు గానే ఉంది కానీ, ప్రత్యన్మాయం కనబడటం లేదని ఆయన వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ పెడన ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఒకప్పుడు దేశం మొత్తానికి ఆహారాన్ని అందించి అన్నపూర్ణగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ నేడు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక గంజాయి మారక ద్రవ్యాల అక్రమ రవాణాకు హబ్బుగా మారింది. అనంతరం నారాయణరావు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ స్థాయి, మండల స్థాయి నాయకులు, జిల్లా నియోజకవర్గ తెలుగు యువత కమిటీ, జిల్లా మరియు నియోజకవర్గ మహిళా కమిటీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బీసీ నాయకుల అరెస్టులు దారుణం

విశాలాంధ్ర-గుడివాడ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, వాసుల అక్రమ అరెస్టులు దారుణమాని టీడీపి బిసి నాయకులు డా॥గొర్జి సత్యనారాయణ, వసంతవాడ దుర్గరావు, శొంఠి రామకృష్ణ, మాజ్జాడ నాగరాజులు అన్నారు. గురవారం స్థానిక టీడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బిసి నాయకులపై కక్ష పూరిత ధోరణితో వ్యవహరిస్తూ, అక్రమ అరెస్టులు చేస్తూ పాలన సాగిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న బిసిలు త్వరలోనే వైసీపీ ని సాగనంపటం తప్పదన్నారు. బీసీ నాయకులైన అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, చింతకాయల అయ్యన్నపాత్రుడు, కూనా రవికుమార్, గౌతు శిరీష, చింతకాయల విజయ్, వీరంకి గురుమూర్తి, దొంతు చిన్నాలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో పెట్టి వారి కుటుంబాలను ఎంతో మానసిక వేదనకు గురిచేశారన్నారు. ఇదేనా వైసీపీకి బీసీ లపై ఉన్న ప్రేమ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మెరుగు మాల బ్రహ్మయ్య, అంగ దాల శ్రీను, కోలవెన్ను గోపాలకృష్ణ, బూరాడ మధు, చాంగంటిపాటి దేవేంద్రుడు, కోడూరి ప్రభు, కునుకు మోహన్, రాజులపాటి వీరబాబు, ఓలేటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PADMAJA GADDAM** (Old Name) **W/o. K.S.V.V. VARA PRASAD,** R/o. D.No.11-184/A, Kolavennu Street, Kankipadu, Krishna District., Andhra Pradesh. Have changed my name from **KUNAPAREDDY VENKATA PADMAJA** (New Name) Henceforth, I will be called & Know as **KUNAPAREDDY VENKATA PADMAJA**

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన M/s.టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లి. (TCHFL)విజయవాడ బ్రాంచివారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు కృష్ణా జిల్లా, ఆగిరిపల్లి(మం) & గ్రామం, డోర్.నెం.4-40 కాపురస్తులు అవుల వరప్రసాద్ గారి భార్య అవుల పావని గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని దీటో గ్రామకాపురస్తులు అవుల బసవమ్మ వగైరాలు గార్ల వద్ద నుండి ది.09-12-2020న విక్రయ దస్తావేజు నెం.7002/2020 యస్.ఆర్.ఓ. గన్నవరం ద్వారా విక్రయం పొంది సర్వ హక్కులతో అనుభవించుచున్న ఆస్తిపై ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించియున్నారు. సదరు ఆస్తి అవుల వెంకటేశ్వరరావు, వారి తండ్రిగారు, సోదరులు, సోదరీమణులు కలసి లోగడ 1985వ సం॥కు పూర్వము మూజువాణిగా భాగపంపిణీ చేసుకున్న రీత్యా అవుల వెంకటేశ్వరరావుగారి వాటాకు రాబడి, ఆయన ఇంటిస్టేట్‌గా మరణించిన దరిమిలా వారి ముఖ్య వారసులైన 1) అవుల బసవమ్మ, 2) చిట్టేటి సుబ్బమ్మ, 3)బొట్లా రావమ్మా, 4)బోసం అంజలి గార్లకు సంక్రమించినదని అట్టి ఆస్తిని పై విక్రయ దస్తావేజు రీత్యా కొనుగోలుచేసి సర్వ హక్కులతో అనుభవించు చున్నానని చెప్పి నాక్లయింటును ఋణంకొరకు సంప్రదించియున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరుచేయు ఋణముపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లెయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లెయిములు తెలియజేయనిచో నిష్కేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు అక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:కృష్ణ డి॥, నూజివీడు సబ్.డి॥, ఆగిరిపల్లి(మం & గ్రా), లోని ఆర్.యస్ నెం.102/1 దాఖలా సమీప డోర్.నెం.4-43 చ.గ. 107.65లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. **తూర్పు:** అవుల బసవమ్మ వగైరాలచే ఏర్పాటు చేయబడిన అ.6లు వెడల్పుకలిగిన జాయింటు దారి, **దక్షిణం:** జాయింటు దారి, **పడమర:**అవుల సీతారామయ్య, బోసం పుల్లయ్య గారల తాలూకు జాయింటు దారి, **ఉత్తరం:** అవుల బసవమ్మ వగైరాల స్థలం కొంతవరకు, బోసం పుల్లయ్యగారి ఇల్లు, స్థలము కొంతవరకు.

సాంబెలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ.సెల్: 9949533987
విజయవాడ, తేది: 04-05-2023

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ నా క్లయింటు అయిన కంకిపాడు గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా, డోర్ నెం.12-10ఎ, వేమూరివారి వీధి నకు చెందిన **మాలెల్ల రామయ్య గారి కుమారుడు నెహ్రూజీ అలియాస్ వెంకటరమణగారి** సంజాయిషిపొంది తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ది. **07.05.1990**న తేదీన గుంటూరుజిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామమునకు చెందిన **గాలి హనుమాన్ రెడ్డిగారి కుమారుడు నారాయణరెడ్డి** వగైరాల వలన కంతేరు గ్రామములోగల ఒక స్థిరాస్తిని కొనుగోలు చేసి తాడికొండ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీస్ నందు డాక్యుమెంట్ **నెం.370/1990**గా రిజిష్టర్ చేయించుకుని ఆ రోజు నుండి ఈ రోజు వరకు స్వాధీన హక్కుభుక్తములతో అనుభవించుచున్నారు. ఇట్టి స్థితిలో అట్టి ఒర్జినల్ డాక్యుమెంటు మరియు ఇతర ఆస్తులకు సంబంధించిన జిరాక్సు డాక్యుమెంట్స్ కాపీలు మరియు ఖాళీ బాండ్ పేపర్లు ఇవన్నికూడా ఒక చేతిసంచిలో పెట్టుకుని అట్టి చేతి సంచిని తనయొక్క మోటారు బైక్ నకు తగిలించుకుని తన ఇంటి వద్ద నుండి కంకిపాడు బస్ స్టాండ్ సెంటర్ లో వున్న జిరాక్సు షాపునకు పై తెలిపిన డాక్యుమెంట్లు జిరాక్సు తీయించుకొనే నిమిత్తము వెళ్ళియున్నారు. వెంటనే తనయొక్క మోటారు బైక్ నకు ఉన్న చేతి సంచిని చూసుకొనగా అట్టి సంచి దారిలో ఎక్కడో జారిపడిపోయినదని తెలుసుకొని అక్కడి నుండి వెతుకుచూ ఇంటివద్దకు వచ్చి చూసుకొనగా అట్టి సంచి ఎక్కడా కనిపించియుండలేదు. ఇట్టి స్థితిలో నా క్లయింటునకు చెందిన పై తెలిపిన ఒర్జినల్ డాక్యుమెంట్స్ మరియు ఇతర డాక్యుమెంట్స్ మరియు బాండ్ పేపర్లపై ఎవరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. మరియు ఎవరికైనా అట్టి డాక్యుమెంట్స్ దొరికినచో, క్రింది తెలిపిన మా అడ్రసుకు తెచ్చిఇవ్వగలరు మరియు మాకు తెలుపగలరు.

బండి నాంచారయ్య, బండి జ్యోతి, అడ్వకేట్స్, మెయిన్ రోడ్డు, కంకిపాడు పోస్టు & మండల్, కృష్ణాజిల్లా. ఫోన్ నెం. 9493151848

యన్నం కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : మండల పరిధిలోని కొత్తమాజేరులో విద్యుత్ షాకుతో మృతి చెందిన రైతు యన్నం సాంబశివరావు కుటుంబానికి మాజేరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. గురువారం మృతుని భార్య పద్మకు సొసైటీ చైర్మన్ అరజా శివశంకర్ ఈ సహాయం అందచేశారు. కార్యక్రమంలో సొసైటీ కమిటీ పర్సన్లు మోతుకూరి నాగమల్లేశ్వరరావు, పల్లె కోటేశ్వరరావు, సీఈఓ ఎస్ఎస్ చక్రపాణి పాల్గొన్నారు.

మండలంలో సంక్షేమ పథకాల క్యాలెండర్ విడుదల

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే నిమిత్తం క్యాలెండర్ను ఎంపీపీ గోగం సురేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, ఇంచార్జ్ ఎంపీడీవో ఎం. నాగిరెడ్డి,ఆ కార్యాలయ ఏవో రమణారావు, గురువిందగుంట ఎంపీటీసీ వేమూరి మోహన్, ఆ పార్టీ నాయకులు దొండపాటి రాంబాబు, దూడల నాగార్జున్,తదితరులు గురువారం ఆవిష్కరించారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-కోడూరు : వి.కొత్తపాలెంలో గడప గడపకు తిరుగుతూ ఏవైనా సమస్యలు ఉంటే అడిగి మరీ తెలుసుకొని తక్షనణమే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నారు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ ఈ మూడేళ్లలో ప్రజలకి అందించిన సంక్షేమాన్ని వివరిస్తున్నారు. గడప గడపకు తిరుగుతున్న సమయంలో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేసి పథకాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యువ నాయకులు వికాస్ బాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నైట్ వాచ్‌మెన్లకు నియామక పత్రాలు

విశాలాంధ్ర-పెడన: పెడనలో తమ కార్యాల యం వద్ద నియోజకవర్గ పరిధిలో ఉద్యోగ నైట్ వాచ్‌మెన్‌గా నియమిం చిన వారికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ నియామక పత్రాలు అందించారు. పెడన అర్బన్ / రూరల్ 7 మందికి, కృత్తివెన్ను 11, బంటుమిల్లి 10, గూడూరు మండలంలో 7 మందికి, మొత్తం 35 మందికి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని జెడ్పి ఉన్నత పాఠశాలలో నైట్ వాచ్మెన్ లను నియమించాలని ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా నియోజకవర్గ పరిధిలో ఈరోజు 35 మందిని నైట్ వాచ్‌మెన్‌గా నియమించిన వారికి నియామక పత్రాలు అందించామన్నారు. నియామక పత్రాలు పొందిన వారు బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బళ్ళ జోష్నారాణి, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన రావు, పెడన ఎంపీపీ రాజులపాటి వాణి, పెడన మండల ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు, పార్టీ అధ్యక్షులు కొండవీటి నాగబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు బండారు మల్లికార్జునరావు, గొరిపర్తి రవి, సర్పంచులు బండారు చంద్రశేఖర్, మందపాటి ప్రదీప్, కౌన్సిలర్లు గంగయ్య, పిచ్చుక సతీష్, గరికముక్కు చంద్రబాబు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ, విద్య కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

హాఫీజ్ పాషాను ముతావల్లిగా కొనసాగించాలి

- వక్ఫ్ బోర్డు ప్రత్యేకాధికారికి భక్తుల వినతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నెల్లూరులోని రహ్మతాబాద్ షరీఫ్ బాబా దర్గా ముతావల్లిగా హాఫీజ్ పాషాకు బాధ్యతల నుంచి తొలగించడం అన్యాయమని, ఆయనను తక్షణమే తిరిగి ముతావల్లిగా కొనసాగించాలని నెల్లూరుకు చెందిన పలువురు భక్తులు కోరారు. ఈ మేరకు గురువారం విజయవాడలోని వక్ఫ్ బోర్డ్ రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందించారు. అనంతరం మీడియాతో భక్తుడు జిలానీ మాట్లాడుతూ నెల్లూరు దర్గాలో ముతావల్లిగా గులామ్ నక్ష్ బంద్ హాఫీజ్ బాషా 2017 నుంచి మితావల్లిగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆయన నేతృత్వంలో దర్గా అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని చెప్పారు. ఒక కేసుని అడ్డం పెట్టి ముతావల్లిని తొలగించడం వక్ఫ్ చట్టాలకు విరుద్ధమన్నారు. క్రిమినల్ కేసు శిక్ష పడిన తర్వాతే చర్యలు తీసుకోవాలని, ఇందుకు విరుద్ధంగా కేసు నమోదు అయిన వెంటనే ముతావల్లిని తొలగించడం అన్యాయమన్నారు. తక్షణమే ఆయనను ముతావల్లిగా నియమించాలని విజ్ఞప్తి చేశారు.

రేపు చేబ్రోలు ద్వితీయ వర్ధంతి

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రజా సమస్యల కోసం అహర్నిశలు పోరాడిన కమ్యూనిస్టు నాయకులు చేబ్రోలు భాస్కరరావు రెండవ వర్ధంతి వేడుకలు మొవ్వ మండలం లోని చినముత్తేవి గ్రామంలో శనివారం నిర్వహించను న్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు గురువారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ రఘు తదితరులు పాల్గొంటారని ఆయన ప్రకటించారు.

సచివాలయం సిబ్బంది ప్రజలకు జావాబుదారిగా పనిచేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : సచివాలయం సిబ్బంది ప్రజలకు జావాబుదారిగా పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. గురువారం స్థానిక 25,26,28,29వ వార్డుల సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో సంక్షేమ పథకాల రికార్డులు, పర్సనల్ రిజిస్టర్, సెలవు రిజిస్టర్ల, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. అనతరం అయన మాట్లాడుతూ ప్రజలకు ప్రతి విషయంలోను వారితో ప్రేమ పూర్వకంగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చూచిచారు.

పెట్టుబడులు శూన్యం యువతకు శాపం

మాదకద్రవ్యాలకు యువతను బానిసలుగా తయారు చేస్తున్న ప్రభుత్వం : ఎంఎస్ బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జగన్ రెడ్డి సైకో పాలన కారణంగా గడిచిన మూడేళ్లలో రాష్ట్రం సుమారు లక్ష 30 వేల కోట్ల రూపాయలు పెట్టుబడు లను కోల్పోయిందని టీడీపీ మైనారిటీ నాయకులు ఎమ్ ఎస్ బేగ్ అన్నారు. గురువారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసుకున్న కాంట్రాక్టులను రద్దు చేయడంతో పాటు జాకీ, లాంటి కొన్ని కంపెనీలను డబ్బులు ఇవ్వాలంటూ వైసీపీ నాయకులు వేధించటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. విదేశీ పెట్టుబడిదారులకు అత్యంత ప్రాధాన్యత ఉన్న ఏపీ ఇప్పుడు ఎఫ్ డి ఐ లను ఆకర్షించడంలో దేశంలోనే 14వ స్థానానికి పడిపోయిందని తెలిపారు. అంది వచ్చిన అవకాశాలను పక్క రాష్ట్రమైన తెలంగాణ సద్వినియోగం చేసుకుంటుందన్నారు. 35 ఏళ్లలో ఏపీ కంటే తెలంగాణకు 28 వేల కోట్లు ఎక్కువ ఎఫ్డిఐలు వచ్చాయని అన్నారు. దీనికి భిన్నంగా టిడిపి హయంలో తెలంగాణ కంటే ఏపీకి 20 వేల కోట్లు ఎక్కువ వచ్చాయని అన్నారు. ఏపీని గంజాయివనంగా తయారు చేసిన ముఖ్యమంత్రి చరిత్రలో నిలిచిపోతారన్నారు. 2021 లో దేశంలో 7.5 లక్షల కిలోల పైగా గంజాయి పట్టుబడింది అందులో అగ్రభాగం 2 లక్షల కిలోల పైగా ఆంధ్రప్రదేశ్ లోనే పట్టుబడుతుందన్నారు. డ్రగ్స్ సంస్కృతి పెరగడానికి ముఖ్య కారణం యువతకు ఉపాధి కల్పన లేకపోవడమే అని విమర్శ చేశారు చాలామంది యువత ముఖ్యంగా కాలేజీ దశలోనే గంజాయి, డ్రగ్స్,మద్యానికి అలవాటు పడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో టీ డి పి జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ దనేకుల వెంకట సుబ్బారావు, రాష్ట్ర బిసి సెల్ నాయకులు బూర కనకారావు , డివిజన్ అధ్యక్షులు రావూరి సత్యనారాయణ, కొప్పుల గంగాధర్ రెడ్డి, నందం భవాని ప్రసాద్, గోలి శ్రీనివాసరావు, ఖాజా అలీ , బేవర రవి కుమార్, కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

7న సివిల్స్ శిక్షణకు ప్రవేశ పరీక్ష

పోస్టర్ ఆవిష్కరించిన వైజాగ్ మునిసిపల్ కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ఉచిత సివిల్స్ శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విశాఖపట్నం మునిసిపల్ కమీషనర్ సాయికాంత్ వర్మ అన్నారు. ఎం.జి. రోడ్డులోని శరత్ చంద్ర ఐఎస్ అకాడమిలో ఉచిత సివిల్స్ శిక్షణకు సంబంధించిన పోస్టర్ను గురువారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సివిల్స్ చదవాలనే కోరిక ప్రతి విద్యార్థికి ఉంటుందని, అయితే శిక్షణ, తదితర అంశాలపై పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం వలన ఎక్కువ మంది సివిల్స్ చదవడం కష్టం అనుకుంటారన్నారు. నిజానికి సివిల్స్ ప్రణాళికా బద్దంగా చదివితేసులభంగా ర్యాంకు సాధించవచ్చని తెలిపారు. ముఖ్యంగా తెలుగు మీడియం విద్యార్థులు కూడా చక్కటి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ క్రింద శరత్ చంద్ర ఐఎస్ అకాడమీ ఉచితంగా యుపిఎస్సి సివిల్స్ శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లుచేస్తుందని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ఐఎస్ ఆఫీసర్లుగా తయారుకావాలన్నారు. శరత్ చంద్ర ఐఎస్ అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్ చంద్ర మాట్లాడుతూ సివిల్స్ కోచింగ్లో పూర్తిస్థాయిలో శిక్షణ అందించేందుకు మే 7వ తేదీన స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడ, హైదరాబాద్, న్యూఢిల్లీలోని తమ బ్రాంచి శాఖల నందు పరీక్ష రాసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇతర ప్రాంతాలలో ఉన్నవారు ఆన్లైన్ ద్వారా కూడా పరీక్ష రాయవచ్చని తెలిపారు. పదవ తరగతి పూర్తియిన వారికి ఇంటర్ తో పాటు సివిల్స్ ఫౌండేషన్, ఇంటర్మీడియట్ కోర్సు పూర్తయిన వారికి డిగ్రీతో పాటు సివిల్స్ ఫౌండేషన్ కోర్సు ఉచితంగా ఇవ్వనున్నామని తెలిపారు. స్కాలర్షిప్ పరీక్షలో మెరిట్ వచ్చిన వారితో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్ కొరకు 9494 188 688 ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలన తెలుసుకోవచ్చని తెలిపారు.

తడసిన ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: అకాల వర్షాల కారణంగా కల్లాల్లోనే తడసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిర్ణయం తీసుకుంటూ వెంటనే ప్రకటన చేయాలని భారత కిసాన్ మహాసభ(ఎఐకెఎం) రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్ డిమాండ్ చేశారు. విస్సన్నపేటలో నష్టపోయిన రైతులను గురువారం ఆయన కలిసి, పంటలను పరిశీలించారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లోని వేలాది ఎకరాల పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రధానంగా ఆయా ప్రాంతాల్లో వరి, మొక్కజొన్న, మామిడి తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. పభుత్వం రైతులను ఆదుకునేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఆయనతోపాటు సంఘం నాయకులు బి.పీక్లానాయక్, పి.గోవిందు, బి.మారయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కారల్‌మార్క్స్ జయంతి



విశాలాంధ్ర-విజయవాడ : మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, తత్వ, ఆర్థిక శాస్త్రవేత్త, శాస్త్రీయ కమ్యూనిజం ప్రతిపాదితుడు కామ్రేడ్ కారల్‌మార్క్స్ 205వ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్ల్ మార్క్స్, ఎంగెల్స్ - లెనిన్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ హనుమాన్ పేటలోని కార్ల్ మార్క్స్ - ఎంగెల్స్ విగ్రహాల వద్ద శుక్రవారం ఉదయం 9:30 గంటలకు జరుగుతుందని పేర్కొన్నారు. మార్క్స్‌కు నివాళుల కార్యక్రమంలో సీపీఐ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

సీపీఐ సభ్యులు చేపూరి జానకమ్మ మృతి

విశాలాంధ్ర-విజయవాడ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 49వ డివిజన్ పార్టీ సభ్యులు చేపూరి జానకమ్మ (85) గురువారం ప్రైజర్‌పేటలోని తన ఇంటి వద్ద మృతి చెందారు. ఈమెకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. భర్త కోటేశ్వరరావు గతంలోనే చనిపోయారు. జానకమ్మ భర్త చేపూరి కోటేశ్వరరావు పార్టీ నాయకులుగా ఆ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారు. వీరి కుటుంబం మొత్తం పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్ర వహిస్తున్నారు. కుమారుడు నాగేశ్వరరావు ప్రస్తుతం 49వ డివిజన్ పార్టీ డివిజన్ సహాయకార్యదర్శిగా పని చేస్తున్నారు. జానకమ్మ మరణవార్త తెలియగానే జిల్లా పార్టీ డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె భౌతిక కాయంపై పార్టీ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నగరపార్టీ కార్యదర్శి వర్గసభ్యులు తాడి పైడియ్య, బోరా రామకృష్ణ, కె.భార్గవ, తిప్పాబత్తుల వెంకటేశ్వరరావు, వినుకొండ శాంసన్, గుప్పలగట్టు రాంబాబు, కొరంకి చిన్నారావు, జిరా పెద్ద లాజరు, ఎం.డి.సులేమాన్, గొబ్బు చంద్రరావు, విజయకుమార్ (బాబు), ముగ్గుపూడి భూషణం, ఇప్పిలి రంగారావు, శీరం రవి, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

చేపూరి జానకమ్మ (ఫైల్)

మహిళల స్వయం ఉపాధికి కుట్టుమిషన్లు ఏర్పాటు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ సర్కిల్స్-3 పరిధిలో స్లమ్ ఏరియాలోని మహిళాలకు స్వయం ఉపాది కల్పించేందుకు కుట్టు శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మహిళలకు ఉపాది కల్పించేందుకు నగరంలో 22 కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చేందుకు అనుభవం, ఆసక్తి ఉన్న టైలరింగ్ టీచర్లు నగర పాలక సంస్థ యూసీడీ విభాగం ప్రాజెక్ట్ ఆఫీసర్ శకుంతలను సంప్రదించాలని తెలిపారు.

ఉత్తమ కమ్యూనిస్టు శేషగిరిరావు

అంతిమయాత్రలో పాల్గొన్న సీహెచ్ కోటేశ్వరరావు, దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండలంలోని అనిగండ్లపాడు గ్రామానికి చెందిన కామ్రేడ్ వలంకొండ శేషగిరిరావు (68) బుధవారం ఉదయం 5 గంటలకు గుండె నొప్పి రావడంతో ఆయన స్వగృహంలోనే మృతి చెందారు. ఆయన అంతిమ యాత్ర గురువారం అనిగండ్లపాడు గ్రామంలో జరిగింది. ఈ అంతిమయాత్రలో సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు, డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొన్నారు. పూలమాలలతో ఏర్పాటు చేసిన మహా ప్రస్థాన వాహనంపై శేషగిరిరావు మృతదేహాన్ని పడుకోబెట్టి గ్రామంలో మేళ్లతాళలు, వాయిద్యాల మధ్య ఎర్ర జెండాలు పట్టుకొని అంతిమయాత్ర కొనసాగింది. ముందుగా మృత దేహంపై సీహెచ్ కోటేశ్వరరావు, దోనేపూడి శంకర్ ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి జోహార్లు అర్పించి, ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేషగిరిరావు ఎంతో క్రమశిక్షణ గల వ్యక్తిగా సీపీఐ కార్యకర్తగా గ్రామంలో, చుట్టు పక్కల గ్రామాలలో కూడా మంచిపేరు తెచ్చుకున్నాడని, ఉత్తమ కమ్యూనిస్టుగా బతికినంతకాలం జీవించాడని, ఆయన లేనిలోట్టు కమ్యూనిస్టుపార్టీకి తీరనిలోటని అన్నారు.

ఈ కార్యక్రమంలో శేషగిరిరావు సోదరులు సీపీఐ సీనియర్ నాయకులు వలంకొండ బ్రహ్మాం, సీపీఐ నందిగామ నియోజకవర్గం కార్యదర్శి చూందూరు సుబ్బారావు, పాటిబండ్ల లక్ష్మయ్య, సీపీఐ గ్రామ కార్యదర్శి గడ్డం శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు, మాజీ ఎంపీపీ పొన్నం నరసింహారావు, మండల కార్యదర్శి కనకపుడి బాబురావు, సహాయ కార్యదర్శి వలంకొండ భాస్కరరావు, చల్లాల శివాశి (సిద్దాంతి), గడ్డం నాగేశ్వరరావు, వేల్పుల కాంతయ్య, గరిడి వెంకటేశ్వర్లు, పద్మాల వెంకటేశ్వరరావు, పద్మాల మునసోబు, పత్తిపాటి, రామారావు, వలంకొండ, నరసింహారావు, వలంకొండ, బుజ్జి, వలంకొండ, చంద్రశేఖర్, వలంకొండ భూపేస్, వలంకొండ బసవయ్య, టీడీపీ నాయకులు తిరుపతమ్మ ఆలయ మాజీ చైర్మన్ అత్తులూరి అచ్చుతరావు, తోట్టెంపూడి భద్రయ్య, కర్నాటి వెంకటరమణ, వైసిపి నాయకులు బెజవాడ శ్రీనివాసరావు, ఎస్సీసెల్ నాయకులు కనకపూడి భాస్కరరావు, దోసపాటి దానయ్య, సీపీఎం నాయకులు వలపుదాసు గురవయ్య, ఎర్రబోలు రామారావు తదితరులు పాల్గొన్నారు. శేషగిరిరావు అంతిమ యాత్రలో పాల్గొన్న సీపీఐ కార్యకర్తలకు సానుభూతి పరులకు పాల్గొన్న ప్రతి ఒకరికి పేరు పేరున సీపీఐ సీనియర్ నాయకులు వల్లంకొండ బ్రహ్మాం ధన్యవాదాలు తెలిపారు.

రీసర్వే పనులు వేగవంతం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈ నెల 10వ తేదిలోపు మొదటి విడత స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రత్యేక కార్యదర్శి జి.సాయిప్రసాద్‌కు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా రీ సర్వే పనుల ప్రగతిని గురువారం సీసీఎల్ ఏ కార్యాలయం నుండి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సర్వే అధికారులతో స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 25,834 సర్వే రాళ్ళకుగాను 24,100లకు పైగా రాళ్ళను పాతే ప్రక్రియను పూర్తి చేశామని, మిగిలిన 1,734 రాళ్ళను ఈనెల 10వ తేదిలోపు పూర్తి చేయనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని జిల్లాలో మొదటి విడతలో 14 గ్రామాల్లో సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను ఈనెల 10వ తేదీలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొదటి విడత జిల్లాలో 14 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయబడిందని, ఆయా గ్రామాల్లో సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను ఈ నెల 10వ తేదీలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొదటి విడతలో 25,834 స్టోన్ ప్లాంటేషన్ చేయాల్సి ఉండగా నేటి వరకు 24,100 సర్వే రాళ్ళను నాటడం జరిగిందని మిగిలిన సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయునున్నామన్నారు. భూముల స్వచ్ఛీకరణ మొదటి విడత పూర్తి చేశామని, ఎన్నో ఏళ్ళుగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన రీ సర్వే కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పీ.సంపత్‌కుమార్, జిల్లా సర్వే అధికారి కే.సూర్యారావు పాల్గొన్నారు.

అకాల వర్షంతో రైతుల పరిస్థితి దయనీయం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని బొర్రా కిరణ్ అన్నారు. ఇబ్రహీంపట్నం లోని జూపూడి, మూలపాడు, దాములూరు, చిలుకూరు, కోటికలపూడి గ్రామాలలోని మొక్కజొన్న, దాల్వావరి, అరటి తోటలను స్థానిక నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం వడ్డీలకు రుణాలు తీసుకురావడం ఆ తరువాత ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయి చివరకు రైతుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు అండగా ఉండి వారిని ఆదుకోవాలని, కానీ రాష్ట్రంలో రైతుల పక్షపాతిగా చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం మాత్రం, అందుకు విరుద్ధంగా నడుచుకుంటుందని తెలిపారు. ఇప్పటికైనా రైతుల పక్షపాతిగా చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో పంటను ఆరబెట్టుకోవడానికి కనీసం పట్టాలు కూడా లేకుండా రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండవలసిన గోదాములు కూడా అందుబాటులో లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు, రాము, దామస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ విద్యా సంవత్సరం నుంచే మెడికల్ కాలేజీలో తరగతులు: పేర్ని నాని

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రభుత్వం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని మాజీ మంత్రి పేర్ని నాని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 150 సీట్లతో విద్యా సంవత్సరం నుంచి మొదలు కానున్నట్లు పేర్కొన్నారు. మచిలీపట్నంలో మెడికల్ కాలేజి ఏర్పాటుకు కేంద్రం అనుమతి ఇవ్వటంతో 67 ఎకరాల విస్తీర్ణంలో 550 కోట్ల రూపాయలతో కళాశాల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా పూర్తి చేసిందని తెలిపారు. బందరు ప్రజల చిరకాల కోరికైన పోర్టు నిర్మాణానికి ఈ నెల 22వ తేదిన సీఎం జగన్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

NAME CHANGE

I, UDAYAGIRI SRI RANGANATH S/o URP Srinivas, R/o plot no: 30, Road No: 6, Scctor No:1, Lotus land Mark, Kedareswara pet, Vijayawada. Andhra Pradesh, India - 520003. have changed my name from Udayagiri Jyothiradhithya Sri Ranganath (Old name) to UDAYAGIRI SRI RANGANATH (New name). Hence forth I will be known as UDAYAGIRI SRI RANGANATH

CHANGE OF NAME

I, **SHAIK MUHAMMAD ALITAF** (Old Name) S/o. **SHAIK ISMAIL**, R/o. Q.No. 809/E, Railway Quarters, Wynchipet, Vijayawada NTR District, Andhra Pradesh, have changed my name to **SHAIK MOHAMMAD ALTAF** (New Name). Hereafter my name is known as **SHAIK MOHAMMAD ALTAF**.

నెమలి వేణుగోపాల స్వామి దేవస్థానం ఈఓగా ఎంకెటిఎన్ వరప్రసాద్ పదవి బాధ్యతలు

విశాలాంధ్ర-గంపలగూడెం : ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాల స్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారిగా ఎం కె టిఎన్ వరప్రసాద్ గురువారం నాడు పూర్తి బాధ్యతలు చేపట్టారు .ఇక్కడ ఇంచార్జ్ అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న డి. శ్రీరామ్ వరప్రసాద్ నుంచి ఆయన పూర్తి బాధ్యతలు స్వీకరించారు .ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి గోపాల చార్యులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే దుకాణాలు సీజ్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో డిఅండ్‌ఓ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే షాప్స్ సీజ్ చేయడంతో పాటుగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని ఏటి అగ్రహారం మెయిన్ రోడ్‌లో ఎంహెచ్‌ఓ డాక్టర్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రజారోగ్య అధికారుల బృందం వ్యాపార వాణిజ్య సంస్థలను ట్రేడ్ లైసెన్స్‌లు ఉన్నదీ లేనిది, రెన్యువల్, ట్రేడ్ ఫీజులు చెల్లింపుపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. డ్రైవ్ లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తున్న మెకానిక్ షాప్‌ను సీజ్, పరిసరాల పరిశుభ్రంగా నిర్వహణ చేయకపోవడం పై కగ్రీస్ పాయింట్‌కు రూ.5 వేలు అపరాధ రుసుం విధించి, మరో 5 షాప్స్ కు నోటీసులు జారీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు ఆనందకుమార్, సోమ శేఖర్, ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున రావు, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేయండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: గిరిజన విద్యార్థుల్లో విద్యాప్రమాణాల పెంపు దిశగా అధ్యాపకులు కృషి చేయాలని గిరిజన సంక్షేమశాఖ జిల్లా సంయుక్త కార్యదర్శి ఎం.రమణమూర్తి సూచించారు. మండలంలోని కొండపర్వలోని తమశాఖ గిరిజన బాలికల గురుకుల కళాశాల(ప్రతిభా కళాశాల)ను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ సాగుతున్న ఎంసెట్, నీట్ కోచింగ్‌కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలపై విచారించారు. అనంతరం త్వరలో ఈ కళాశాలను మార్పు చేయనున్న విస్సన్నపేట బీసీ సంక్షేమశాఖ సమీకృత వసతిగృహం(ఇంటిగ్రేటెడ్ హాస్టల్) భవనాన్ని చూశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కళాశాల ప్రిన్సిపల్ ఝాన్సీలక్ష్మి, గురుకుల విభాగం జిల్లా సమన్వయకర్త జి.జాన్సన్ దేవరాజ్, గురుకులం ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: వివాహిత అనుమానాస్పద మృతి చెందిన ఘటన గురువారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంకు చెందిన ఓర్సు శివనాగమణి, వెంకటేష్‌కు పదేళ్ల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు సంతానం. భర్తతో కలిసి హైదరబాద్‌లో నివాసముంటుంది. ఈనెల 3వతేదీన విజయవాడ రామవరప్పాడులోని శివనాగమణి తన సోదరి ఇంటికి వచ్చింది. కడుపు నొప్పితో బాధపడుతుంటే ఆస్పత్రికి తరలించారు. కడుపు నొప్పి బాధతట్టుకోలే ఎలుకల మందు తాగినట్లు బంధువులకు తెలియపరిచింది.దీంతో బంధువులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించారు. మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ మేరకు ఆస్పత్రి వర్గాలు ఇచ్చిన సమాచారంతో పటమట పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులకు కష్టాలు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకొని తగిన పరిహారం అందించాలని కోరుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ నేతలు కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాయకులతో కలిసి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరావు తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కష్టాల గురించి ముఖ్యమంత్రికి ఇక్కడి ఎమ్మెల్యేకి సోయలేదు బూడిద మట్టి గ్రావెల్ దోచుకోవటం పంచుకోవడం తప్ప రైతుల కష్టాలు పట్టడం లేదు సిగ్గు లేకపోతే సరి. మళ్లీ మీరు చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేస్తారా మీరేంటి మీ స్థాయి ఏంటి అని ప్రశ్నించారు. మొక్కజొన్న క్వింటాకు 600 రూపాయలు చొప్పున ఎకరాకు సుమారు 30 వేల రూపాయలు నష్టపోతున్నారు. ఏ విధంగా రైతు బతుకుతాడు? పక్క రాష్ట్రం వాళ్ళు వచ్చే రైతులను నిలువునా దోచేస్తున్నారు. మార్క్ఫెడ్ ను రంగంలోని దింపుతామని ఇప్పుడు కొంటామని చెప్తున్నారు, ఇప్పటివరకు ఏం చేశారు ఎందుకు స్పందించలేదు ఇవన్నీ కూడా మాయమాటలే అని అన్నారు. ప్రభుత్వం చెప్పే మాటలు రైతాంగం నమ్మే పరిస్థితి లేదు. తడిసిన రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని కొంటామని ముఖ్యమంత్రి లిఖితపూర్వకంగా ఆదేశాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వాళ్ళ సలహాదారులు సొంత పత్రిక మీడియా ఛానల్లో మాట్లాడుకోవడం తప్ప ప్రయోజనం ఏమీ లేదని, బుధవారం రాత్రి మైలవరంలో నా కళ్ళ ఎదుట 1050 కి లారీలు ఎత్తుతున్నారు, రైతులు కడుపు మండి జాతీయ రహదారిపై ధాన్యం పోస్తే స్టేషన్ కు తీసుకువెళ్లారు. క్రిమినల్ కేసులు ఎందుకు కట్టలేదని కిందిస్థాయి అధికారులను తిడుతున్నారంటే ఏ స్థాయిలో వీళ్ళ అరాచకం ఉందో చూడండి.రైతు కష్టం చెప్పి రోడ్డు ఎక్కితే పోలీస్ స్టేషన్లకు లాక్కెళుతున్నారు. ఈరోజు ఈ కక్కుర్తి కారణం ధాన్యం కొనుగోలు లో కూడా ఏ విధంగా డబ్బులు తినొచ్చో బూతుల మంత్రి నేర్పించాడు. ప్రభుత్వం మిల్లర్లతో లాలూచీ పడటంతో రైతులను శాసిస్తున్నారు ఇష్టారాజ్యంగా దోచేస్తున్నారు.వాళ్ళ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి రైతులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.రైతు భరోసా కేంద్రాలు బోగస్ ముఖ్యమంత్రి మాటలు ఈ ప్రభుత్వం బోగస్ ధరల స్థిరీకరణ నిధి 3,000 కోట్లు విపత్తుల నిధి 4,000 కోట్లు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. ఈరోజు చంద్రబాబు నాయుడు ఉభయగోదావరి జిల్లాలు తిరుగుతున్నారు. రైతులు పడుతున్న బాధలు తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు రామినేని రాజశేఖర్, రావి ఫణి, స్వతంత్ర కుమార్, మైలా సైదులు, కొత్తపల్లి ప్రకాష్, కొండపల్లి మునిసిపాలిటీ టిడిపి కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నసినిమాను విడుదల చేయాల్సిందే...

విశాలాంధ్ర-తెనాలి: దర్శ కుల దినోత్సవం సందర్భంగా ప్రతి చిన్నసినిమా విడుదలకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని మా-ఏపి వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు సినీ దర్శకుడు దిలీప్‌రాజా కోరారు. దర్శకుల దినోత్సవం సందర్భంగా స్థానిక మా-ఏపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే గతంలో ప్రతిరైతుల ఆత్మహత్యల మాదిరిగా విడుదలకు నోచు కోని చిన్న నిర్మాతల పరిస్థితి కూడా అంతేనని, యుద్ధప్రాతిపదికన సినిమా పెద్దలతో వివిధ యూనియన్ నాయకులతో చర్చించి కార్యాచరణ పద్ధతిని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. దేశంలో 3763 సినిమా థియేటర్లు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 572 థియేటర్లు ఉన్నప్పటికీ కొందరు పెద్దల చేతుల్లో థియేటర్లు ఉండటం వలన అనేక చిన్న సినిమాలు విడుదలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత శాఖ మంత్రు లను అలాగే ఫిలిమ్ కార్పొరేషన్ ఎండీలతో తాము చర్చిస్తామన్నారు.

HINDUJA LEYLAND FINANCE

హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : హిందూజా హౌస్, 171, డా. అన్నీ బీసెంట్ రోడ్డు, వర్లీ, ముంబై-400018, కార్పొరేట్ ఆఫీస్: నం.27/ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: డి.నం: 54-20-10/1ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదుట, రాధాకృష్ణ కంటి సిటీ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవాడ-520008.

అందజేయబడని నోటీసుల కోసం సర్ఫేసీ డిమాండ్ నోటీసు పత్రికా ప్రకటన

కింద పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి పొందిన రుణ సౌకర్య ప్రయోజనం యొక్క అసలు మరియు వడ్డీ మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమయినారు. ఈ రుణాలు నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు జారీ చేసిన నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత దీని గురించి బహిరంగ ప్రకటన మార్గంలో వారికి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు & చిరునామా	హామీగా పెట్టిన ఆస్తి/నిర్బంధంలోకి తీసుకోబోవు ఆస్తి యొక్క చిరునామా	నోటీసు పంపిన తేదీ	నోటీసు తేదీ నాటికి బకాయి	రుణ ఖాతా సంఖ్య
1. ఎం/ఎస్. శ్రీ అంజనేయ ఫాస్ట్ ఫుడ్స్ 39-1-79 ఎంజి రోడ్, లబ్బీపేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏపీ- 520010 చిరునామా 2: డి.నం: 27-18-104, గవర్నర్‌పేట్, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ -520010 2. ఎం/ఎస్. శ్రీ అంజనేయ రెస్టారెంట్ 76-8-20/1, క్రాంటి రోడ్, భవానీపురం పొలిటికల్, వార్డు -27, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏపీ- 520012 చిరునామా 2: 6-6-45, 6/1 లేన్, అరండల్‌పేట్, గుంటూరు ఏపీ-522002 3. ఎం/ఎస్. శ్రీ అంజనేయ ఫ్యామిలీ రెస్టారెంట్ 59ఎ-20-3/2ఎ, శ్రీ శివ కాంప్లెక్స్, గురునానక్ కాలనీ, విజయవాడ, ఏపీ-520008 4. శ్రీ జె. మనోహర్ బాబు తండ్రి కృష్ణారావు జూలపల్లి, హెచ్.నం.4-26, రామాలయం వీధి, విజయవాడ, పైదూరుపాడు, కృష్ణా జిల్లా, ఏపీ-521241 శాశ్వత చిరునామా: ఎఫ్.నం.2ఎ, పరుచూరు వారి వీధి, రిథమ్ టవర్స్, పటమటలంక, విజయవాడ 5. శ్రీమతి జూలపల్లి రజనీ భర్త జూలపల్లి మనోహర్ బాబు, హెచ్.నం.: 4-26, రామాలయం వీధి, విజయవాడ, పైదూరుపాడు, కృష్ణాజిల్లా, ఏపీ- 521241 శాశ్వత చిరునామా: ఎఫ్.నం.2ఎ, పరుచూరు వారి వీధి, రిథమ్ టవర్స్, పటమటలంక, విజయవాడ 6. శ్రీ పల్నాటి నరేంద్రకుమార్ తండ్రి వెంకటప్పారావు పల్నాటి హెచ్.నం. 1-220, పేటేరు, రేపల్లె, గుంటూరు, ఏపీ-522265 7. శ్రీమతి నాగినేని పావని భర్త పల్నాటి నరేంద్ర కుమార్, హెచ్.నం. 74-11-2/4, బాపూజీ రోడ్డు, ఆటో నగర్ గేట్ ఎదురుగా, పటమట, విజయవాడ, ఏపీ- 520007 8. శ్రీమతి చింతా మాధవి భర్త మధు బాబు, హెచ్.నం. 34-2-49, గాంధీ బొమ్మరోడ్, పుష్పా హోటల్, కస్తూరిబాయిపేట, వెంకటేశపురం, విజయవాడ, ఏపీ- 520010 9. శ్రీమతి వేములగిరిజ భర్త లక్ష్మణరావు, హెచ్.నం. 2, పైదూరు పాడు, కృష్ణా జిల్లా, ఏపీ-521241 శాశ్వత చిరునామా: పద్మజ టవర్స్, 1వ అంతస్తు, యాక్సిస్ బ్యాంక్ పక్కన,క్రాంటిరోడ్, భవానీపురం, విజయవాడ	కృష్ణా జిల్లా, విజయవాడ ఎస్.ఆర్.ఓ పరిధి, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గవర్నర్‌పేట, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డులో ఉన్న డోర్ నం.27-18-104, పాత అసెస్‌మెంట్ నం.20326, కొత్త అసెస్‌మెంట్ నం.181165, మున్సిపల్ వార్డు నం.21, బ్లాక్ నం.7, రెవిన్యూ వార్డు నం.9, ఎన్.టి.ఎస్. నం.296 లో 330.86 చదరపు గజాలు లేదా 276.641 చదరపు మీటర్లు కొలత భూమి మరియు గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తు కలిగి ఆర్‌సిసి భవనం యొక్క యావత్ ఆస్తి. హద్దులు: ఐటెమ్ నం:1:- 330.86 చదరపు గజాలు. ఇందులో నిర్మించిన ఆర్‌సిసి భవనం. తూర్పు: గ్రావిటీ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆస్తి-43.0 అ॥లు., దక్షిణం: సిస్టా లక్ష్మీపతి శాస్త్రి ఆస్తి-69.50 అ॥లు, పడమర: కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు ప్రవేశం నుంచి ఐటెమ్ నం.2 యొక్క కాంగ్రెస్ ఆఫీస్‌కు దారితీసే రోడ్డు, పరబ్రహ్మశాస్త్రి ద్వారా ఇతరులకు అమ్మిన కొంత భాగం-43.00 అ॥లు. ఉత్తరం: ఇతరుల ఆస్తి-69.0 అ॥లు. ఐటెమ్ నం.2: కృష్ణా జిల్లా, విజయవాడ ఎస్.ఆర్.ఓ. పరిధి, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గవర్నర్‌పేట, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డులో ఉన్న డోర్ నం.27-18-104, పాత అసెస్‌మెంట్ నం.20326, కొత్త అసెస్‌మెంట్ నం.181165, మున్సిపల్ వార్డు నం.21, బ్లాక్ నం.7, రెవిన్యూ వార్డు నం.9, ఎన్.టి.ఎస్. నం.296 లో ఐటెమ్ నం.1లో కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు వైపు ప్రవేశించే మరియు బయటకు వచ్చు స్థలం 23.0 చదరపు గజాలు లేదా 19.230 చదరపు మీటర్ల కొలత స్థలం ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: ఐటెమ్ నం.1 కొంతభాగం, ఇతరుల ఆస్తి కొంత భాగం-19.50 అ॥లు, దక్షిణం: ఇతరుల ఆస్తి-10.50 అ॥లు, పడమర: కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు-19.50 అ॥లు, ఉత్తరం: ఇతరుల ఆస్తి-10.50 అ॥లు. మొత్తం పై 2ఐటెమ్ (మొత్తం 330.86 చదరపు గజాలు + 23.0 చదరపు గజాలు = 353.86 చదరపు గజాలు)ల ఐటెమ్ నం.లు 1 & 2 లు కలిగియున్న 353.86 చదరపు గజాల విస్తీర్ణం.	20-04-2023	రూ. 5,76,91,961.00/-	APHOHY C000019

నోటీసుకు ప్రత్యామ్నాయ సర్వీస్‌గా చర్యలు తీసుకోబడును. పై రుణగ్రహీతలు/లు మరియు/ లేదా వారి హామీదారులు (వర్తించే చోట) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి చెల్లింపులు చేయాలని సూచించడమైనది. విఫలమైతే, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం కింద తదుపరి చర్యలు తీసుకోబడును.

తేదీ : 04.05.2023
ప్రదేశము : విజయవాడ

సం/- అధీకృత అధికారి
హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్.